# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

రూ. 25/-

ఆగస్టు 2017



# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

ఆగస్టు - 2017

సంపుటి-13 విడిప్రతి: రూ.25/- సంచిక - 11

పేజీలు 68

ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ



స్ఫూర్తిప్రదాత
**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**
గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ**
**ఆర్.వి.వి. కృష్ణారావు**
**మరుమాముల దత్తాత్రేయశర్మ**
ప్రధాన సంపాదకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**
ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**
సంపాదక మండలి
**డా. పూర్ణప్రజ్ఞా భారతి**
**అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ**
**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్**
**ప్రసాదవర్మ కామఋషి**
సబ్ ఎడిటర్
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**
గ్రాఫిక్ డిజైనర్
**కంటె సంతోష్‌కుమార్**
ముఖచిత్రం
**సునీతా వాసు**
లీగల్ అడ్వయిజర్
**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం
**దర్శనమ్**
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 9441015469
**e-mail: editordarshanam@gmail.com**
**d_darshanam@yahoo.co.in**


మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శిన్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభాస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥
- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో ...


పరమ పావన పర్వాల కోశం శ్రావణం ... 7
- చిల్లర సీతారామారావు

శ్రావణి ఉపాకర్మ ... 9
- అప్పాల శ్యామప్రణీత శర్మ

స్తవనీయం షోడశ గణేశం ... 11
- డా. యం. అహల్యాదేవి

భారతీయ వైభవం సంస్కృతం ... 15
- డా. అయాచితం నటేశ్వర శర్మ

మహాభారత సారసంగ్రహం ... 20
- కీ.శే. డా. పుల్లెల శ్రీరామచంద్రుడు

యజ్ఞాయుధములు ... 24
- కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య

శ్రీనివాస వైభవం ... 26
- డా. వద్దిపర్తి పద్మాకర్

శివలీలలు ... 28
- డా. పులిగడ్డ విజయలక్ష్మి

సౌందర్యలహరి ... 30
- వంగల సంపత్కుమారాచార్య

వ్యాసభాగవతం ... 32
- వేమూరి వేంకటేశ్వరశర్మ

రామాయణం రసరమ్యం ... 38
- వనం జ్వాలా నరసింహారావు

దశవిధ బ్రాహ్మణులు... ... 44
- డా. గంగాపురం హరిహరశర్మ

తిరుమల చరితామృతం ... 50
- పివిఆర్‌కె ప్రసాద్

జ్యోతిష పురాణం ... 52
- గౌరీభట్ల విట్ఠలశర్మ సిద్ధాంతి

సాగరఘోష ... 54
- డా. గరికిపాటి నరసింహారావు

లక్ష్మీనివాసం ... 62
- డా. ఎమ్వీఎస్ సత్యనారాయణ

# వార్తలలో వివక్ష

సూర్యోదయంలోని రోజునైనా భరించగలంగాని, వార్తాలోకం లేని రోజును ఊహించలేని కాలమిది. కాఫీ తాగుతూ కాసేపైనా పత్రికల్ని తిరగేసేవాళ్లు, రాత్రి ఏడుకాగానే దూరదర్శనుల్లో వార్తలు చూడనివారు చాలా తక్కువే అని చెప్పవచ్చు. అంత ప్రాధాన్యం ఉంది వార్తాప్రసారాలకు ఈ కాలంలో. మరి ఈ వార్తా ప్రసారాలు అన్ని వర్గాల అన్ని వార్తల్ని అందరికీ అందిస్తున్నాయా? వార్తల్ని తప్పుదారి పట్టిస్తున్నాయా? ప్రజల ధ్యాసను ప్రధాన సమస్యవైపు కాక మరో అప్రధాన వార్త వంకకు మళ్లిస్తున్నాయా? అన్నది ఎప్పుడూ చర్చనీయాంశమే

స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దులైనా ఇప్పటికీ హైందవ సంస్కృతికి సంబంధించిన అంశాలకు, హిందూ ధార్మికవాదానికి, ధర్మవీరులకు, ధర్మగురువులకు వార్తాప్రసారాల్లో ఇవ్వవలసినంత ప్రాధాన్యం ఇవ్వలేదు. అదే ఏ ధర్మగురువో, పీఠాధిపతో కాస్త వివాదంలోకి వస్తే చాలు, ప్రత్యేక చర్చాకార్యక్రమాలు పెట్టి మరీ విమర్శిస్తాయి. మరీ ముఖ్యంగా తెలుగు వార్తాప్రసార మాధ్యమాలు ఈ విషయంలో కంకణం కట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో కొంతమంది ధార్మిక, సాంస్కృతిక యోధులు కాలధర్మం చెందారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మగారు, శ్రీ హరిహరశర్మగారు, శ్రీ సోమయాజులు వంటి స్ఫూర్తిప్రదాలు పరమధామానికి చేరుకున్నారు. వారి గురించి కనీస వార్తాప్రచురణం కూడా కనిపించలేదు, వినిపించలేదు. శ్రీ సినారె గారి స్వర్గప్రాప్తి వార్తాప్రసారాల్లో కూడా వారి సినీసంబంధాలే ప్రధాన కారణాలు అని చెప్పడం అవాస్తవమేమీ కాదు.

ప్రసారమాధ్యమాలు మన ధర్మసంబంధిత వార్తలకిచ్చే ప్రాధాన్యం ఇది. అదే దళిత, అల్పసంఖ్యాక వర్గాలవారు ఉత్తర భారతంలో అన్యాయంగా చంపేయబడుతున్నారని, గోరక్షకులని నిర్బంధించాలని యోగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓ బహెన్జీ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానన్న వార్త, దానికి ఓ ఎర్ర సీతారాములవారి సమర్థన వార్తలు గంటలకొద్దీ చర్చాకార్యక్రమాలకు స్థానమిచ్చాయి. తెలుగు వార్తా మాధ్యమాలకు విషయానికి వస్తే భారత రాష్ట్రపతి ఎన్నిక వార్త తెలుగు సినీరంగంలోని మాదకద్రవ్యాల వాడకపు వార్తల ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఎర్రన్నల స్వర్గధామమైన చైనా దేశానికి, మన భారతావనికి మధ్య నెలకొన్న ఉద్రిక్త వాతావరణ సంబంధిత వార్తలు కూడా ఈ మాదక ద్రవ్యాల వార్తల ముందు చిన్నబోయాయి.

పావుగంటలో హిందువులని ఏరేస్తానన్న పెద్దమనిషి ప్రకటన తప్పు కాదు, దాన్ని హైందవ సోదరులు ఖండించడం మాత్రం మతవాద వార్త. ఏడు దశాబ్దాలుగా కశ్మీరాన్ని ప్రభావితం చేస్తున్న రాజకీయ కుటుంబానికి చెందిన ఓ మాజీ ముఖ్యమంత్రిగారు కశ్మీర విషయంలో చైనాను మధ్యవర్తిత్వాన్ని అంగీకరించాలని ప్రకటించడం, తప్పు కాదు, దాన్ని ప్రశ్నించడం తప్పు. చైనాతో ఉద్రిక్తవాతావరణం ఉన్న నెలకొని ఉన్న సమయంలో ఆయన ఆ అమూల్యాభిప్రాయాన్ని వెలువరించడం ఆయనకున్న వాక్ స్వతంత్రం కిందే భావించాలన్నది ప్రసారమాధ్యమాల అభిప్రాయంగా వార్తల ప్రసారం సాగింది. ఇక పశ్చిమ బంగలో అక్కగారి ప్రభుత్వం ఎంత హైందవ వ్యతిరేక ధోరణిని బాహాటంగా ప్రదర్శిస్తున్నా దాన్ని ప్రశ్నించడం అంటే హైందవ మతవాదంగానే భావించాలే తప్ప, దేశరక్షణ, సమగ్రత, సమైక్యతకు గొడ్డలిపెట్టుగా భావించకూడదు. ఏమిటీ ధోరణి? ఎటు పోతున్నాం మనం? ఎందుకు మనం ఏకకంఠంతో ఈ వెర్రి హిందూ వ్యతిరేకతని ప్రశ్నించలేకపోతున్నాం? ఒక్కసారి ఆలోచించండి. చేయి చేయి కలపండి. ధర్మపరిరక్షణకు పూనుకోండి. త్వయా హిందుభూమే సుఖం వర్ధితోహం అని ప్రకటించి ఈ దేశ సమగ్రతను కాపాడుకోవడానికైనా ఇలాంటి దుష్టశక్తుల్ని ఖండించండి. అస్తు. ■

# పాఠక దర్శిని




## 'పాండురంగ' దర్శనమైంది

జూలై నెల మాసపత్రికలోని ఫొటోలు నేత్రానందాన్ని కలిగించాయి. వ్యాసాలు మనసుకు ఆనందాన్ని కలిగించాయి. పాండురంగాశ్రమం గురించి ఇచ్చిన వ్యాసం బాగుంది. ఆశ్రమంలోని ఆలయాలు, అక్కడ జరుగుతున్న ఉత్సవాలు గురించి సవివరంగా ఇచ్చారు. తండోప తండాలుగా వచ్చే జనులు, నామ సంకీర్తన చేస్తున్న వారు, భక్తితో స్వామికి తమకు తోచిన వస్తువులను సమర్పించుకునే భక్తులు వంటి విషయాలను కళ్లకు కట్టినట్టుగా రాయడం మాకు నచ్చింది. శృంగేరీ జగద్గురువులు గురువంటే ఎవరో తమ జ్ఞానామృతం ద్వారా చాలా చక్కగా తెలియజేశారు.

**- పి. సీత, బాపట్ల**

## నిజమే... ముమ్మాటికీ రామచంద్రుడే!

ఆషాఢ పూర్ణిమ సందర్భంగా వ్యాసుని ఔన్నత్యం తెలుపుతూ ఇచ్చిన 'విశ్వవంద్యుడు వ్యాసుడు' వ్యాసం చదివింపజేసింది. భద్రాచలం శ్రీరామచంద్రుని గోత్ర, ప్రవరలు మార్చడం విషయంపై జగన్నాథం గారు, ప్రసాదవర్మగారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాల్సినవి. భద్రాద్రి వాసుడు రామచంద్రుడే కాని రామనారాయణుడు కాదు. ఇది మా అభిప్రాయం కూడా. ఒక్కో నెల ఒక్కో అన్నమయ్య సంకీర్తన గురించి సవివరంగా తెలియజేయడం బాగుంది. మానసిక ఉన్నతికి దోహదం చేసే 'ధ్యానం' గురించి తెలియజేస్తున్న వి.ఎస్.ఆర్ గారికి కృతజ్ఞతలు.

**- వాస్తు రామచంద్ర, నెల్లూరు**

## ఆలోచించాల్సిన 'అపహాస్యం'

లక్షమోదక మహాగణపతి యాగం, ఓరుగల్లు సహస్ర చండీయాగం గురించిన వార్తా విశేషాలు మమ్మల్ని ఆకట్టుకున్నాయి. అలాగే వెండితెరపై జరుగుతున్న అపహాస్యాన్ని వేలెత్తి చూపినందుకు అభినందనలు. ఇప్పటికైనా వారికి ఈ విషయంలో కనువిప్పు కలగాలని ఆశిస్తున్నాం. తెలుగు సాహిత్య జ్యోతి సి. నారాయణరెడ్డి గారి గురించి ఇచ్చిన వ్యాసంలో ఆయనకు దర్శనమ్‌తో గల అనుబంధం గురించి తెలుసుకున్నాం. ఏయే స్వాములు ఎక్కడ చాతుర్మాస్య దీక్ష పాటిస్తున్నారో తెలుపుతూ ఇచ్చిన సమాచారం ఉపయుక్తంగా ఉంది. యజ్ఞాల గురించి తెలియజేయడమే కాక, యజ్ఞాలలో ఉపయోగించే వస్తువులు ఎలా ఉండాలో, ఎలా తయారు చేస్తారో చెప్పే వ్యాసం మాకు నచ్చింది.

**- చోడవరపు నాగేశ్వరరావు, హైదరాబాద్**

## 'దర్శనమ్' చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 300 |
| మూడు సంవత్సరాలకు | రూ. 900 |
| ఆరు సంవత్సరాలకు | రూ. 1800 |
| జీవిత చందా(12 సం.లు) | రూ. 3600 |
| పోషకులు | రూ. 10000 |

**'Darshanam' Syndicate Bank, Malkajigiri branch**
**A/c. No. 30632010015813**
**IFSC Code : SYNB0003063**

## చందాదారులకు విజ్ఞప్తి

మీకు అందే పత్రిక రేపర్‌పై మీ చిరునామా పైన చందా ప్రారంభ, ముగింపు నెలలు ముద్రించి ఉంటాయి. గమనించండి. ఈ నెలతో ముగియనున్న తమ చందాలను వెంటనే పునరుద్ధరించుకోవలసిందిగా మనవి. **ఎడిటర్, దర్శనమ్** పేరుతో చెక్కు/డిడి/మనియార్డరు రూపేణా చందాలను పంపాల్సిందిగా విజ్ఞప్తి. మీరు ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు రేపర్‌పై ఉన్న నెంబర్‌ను తప్పనిసరిగా రాయగలరు. చిరునామాలను స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా కోరుతున్నాం. చిరునామా మారితే తక్షణం తెలియజేయండి. **- ఎడిటర్**




# పరమ పావన పర్వాల కోశం

# శ్రావణం

**భారతీయుల ఆధ్యాత్మిక జగత్తులోని పన్నెండు మాసాలలో శ్రావణం పరమోత్కృష్టం. పేరులోనే శృతికి ఇంపైన ఈ మాసంలో మానవుడు తరించడానికి కావలసిన పర్వాలన్నీ నిండి ఉన్నాయి. ఉపాసనా ప్రధానమైన వైదిక సంస్కృతిలో ఈ మాసానికి గల ప్రత్యేకత ఎనలేనిది. శ్రావణమాసం వచ్చిందంటే చాలు ప్రతి ఇల్లూ దేవాలయాన్ని తలపిస్తుంది. నెల పాటు ఎక్కడ చూసినా భగవన్నామ స్మరణే వినిపిస్తుంది. వివిధ రకాల పూజలు, వ్రతాలు, ప్రత్యేక పర్వాలతో విశేష ఫలితాలను అందించే దివ్యమైన మాసం ఈ శ్రావణం.**

శ్రవణా నక్షత్రంతో కూడిన పూర్ణిమ కలది కావున ఈ మాసాన్ని శ్రావణ మాసం అని పిలుస్తారు. స్త్రీలకు అత్యంత పవిత్రమైనది శ్రావణమాసం. సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, సుఖసంతోషాల కోసం స్త్రీలు ఆచరించే వ్రతాల మాసం ఇది. శ్రావణమాస మంటేనే శుభప్రద మాసం. ఈ మాసంలో వచ్చే పండుగలు, పర్వాలు ఎన్నెన్నో. శ్రావణ మంగళ వారాలూ, శుక్రవారాలలో పెళ్ళయిన ప్రతి మహిళా మంగళగౌరీ నోము నోచుకుంటూ ఉంటారు. పసుపు, కుంకుమ, పూలు, సుగంధ ద్రవ్యాలు మొదలైన వాటిలో మంగళగౌరీ ఉంటుందని భావించి, వాటినన్నింటినీ ఈ వ్రతంలో ఉపయోగిస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నోము నోచుకుంటూ వాయినాలు ఇస్తుంటారు.

శ్రావణ శుక్ల చవితి నాడు నాగచతుర్థి, పంచమినాడు నాగదేవతన ఆరాధిస్తారు. నాగదేవతను ఆరాధిస్తే చెవులకు సంబంధించిన సమస్యలు, గ్రహపీడలు తొలగిపోతాయనే ప్రగాఢ విశ్వాసం భక్తుల హృదయలలో నిబిడీకృతమై ఉంది. అదేవిధంగా శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అని అంటారు. ఈ రోజు విష్ణుమూర్తిని కాని అమ్మవారిని కాని పూజిస్తే సకల లక్షణ శోభితుడైన పుత్రులు జన్మిస్తారని విశ్వాసం. ఈ రోజు గొడుగును దానం చేస్తే విశేష పుణ్యదాయకం. మరుసటి రోజు వచ్చే ద్వాదశిని దామోదర ద్వాదశి అంటారు. ఆ రోజు విష్ణుప్రతిమను దానం చేస్తే మంచిదని పెద్దలు చెబుతుంటారు.

శ్రావణ పూర్ణిమను జంధ్యాల పూర్ణిమ లేదా రాఖీ పూర్ణిమ అని అంటారు. ఈ రోజున నూతన యజ్ఞోపవీతధారణ చేసి జప, అర్చనాదులను నిర్వహిస్తుంటారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రాఖీ

గణపతి రూపం, గణపతి నామం, గణపతి పూజ' ఆర్షభూమిలోని భక్తులను పరవశింపజేస్తాయి. అటువంటి స్వామిని ముందుగా పూజించిన తరువాతే మన పనులు ప్రారంభించడం శాస్త్రసమ్మతం, శుభప్రదం. భక్తి, విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో భక్తులందరూ వినాయకుని పూజించే మంగళప్రదమైన పర్వదినం భాద్రపద శుద్ధ చవితి. అదే వినాయక చవితి. ఆ సందర్భంగా ఈ ప్రత్యేక వ్యాసం మీ కోసం...



# స్తవనీయం షోడశ గణేశం

శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోప శాంతయే ॥



డా॥ యం. అహల్యాదేవి

ఏ పూజ కానీ వ్రతం కానీ ఆచరిస్తున్నప్పుడు ప్రారంభంలో ఆది పూజ్యుడైన గణనాథుని స్మరించడం మన సంప్రదాయం. మన సత్సంకల్పంతో సత్కార్యాలు చేయాలని, సన్మార్గాన నడవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఎలాంటి విఘ్నాలు రాకుండా ఉండాలని ప్రార్థించేది ఆ విఘ్నేశ్వరుడినే.

భక్తులందరూ భక్తి, విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో వినాయకుని పూజించే మంగళప్రదమైన పర్వదినం వినాయక చవితి. భాద్రపద శుద్ధ చవితి నాడు తమ తమ గృహాలలో గణనాథుని ప్రీతితో కొలుస్తారు. గణాధిపతి కనుక అగ్రపూజ అందుకునే దైవంగా నిలిచాడు. ఎటువంటి ఆటంకాలు లేకుండా కృప చూపమని విఘ్నేశ్వరుని కొలుస్తారు. బుద్ధిని వికసింపజేసేవాడు గనుక వినాయకుని తలుస్తారు. కోరిన వరాలనొసగే వరదమూర్తి గనుక వరసిద్ధి వినాయకుని ప్రార్థిస్తారు.

వినాయకుని పూజించడం అంటే ఏటా వచ్చే వినాయకచవితి రోజు ఆయనను స్మరించడం మాత్రమే కాదు, ఆగమ శాస్త్రం ప్రకారం మహాగణేశుని షోడశరూపాలను ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు జరుగుతాయన్నది అనుభవజ్ఞుల మాట.

షోడశ అంటే పదహారు. పదహారు రూపాలలో ఉన్న మహాగణేశుని నామస్మరణ చేసినంతలోనే సర్వశుభాలూ సమకూరుతాయని పూర్వం ఋషులు సెలవిచ్చారు. పర్వదిన శుభ వేళల్లో షోడశ గణపతులకు 21 దివారాత్రాలు నిర్విఘ్నంగా, యజ్ఞ యాగాదులు ఇతర సత్క్రతువులు చేయడం విశ్వశాంతికి దోహదపడుతుందని పండితుల సూచన. ఇహపర సౌఖ్యప్రదాత అయిన శ్రీ షోడశ గణపతుల ఆరాధన, దర్శనం ఎవరికైనా పూర్వజన్మ సుకృతం వల్లనే లభిస్తుందని చెబుతారు.

**షోడశ గణపతులు** 1. శ్రీ బాలగణపతి 2. శ్రీ తరుణ గణపతి 3. శ్రీ భక్తి గణపతి 4. శ్రీ వీర గణపతి 5. శ్రీ శక్తి గణపతి 6. శ్రీ ద్విజ గణపతి 7. శ్రీ సిద్ధి గణపతి 8. శ్రీ ఉచ్ఛిష్ట గణపతి 9. శ్రీ విఘ్న గణపతి 10. శ్రీ క్షిప్ర గణపతి 11. శ్రీ హేరంబ గణపతి 12. శ్రీ లక్ష్మీ గణపతి 13. శ్రీ మహా గణపతి 14. శ్రీ విజయ గణపతి 15. శ్రీ నృత్య గణపతి 16. శ్రీ ఊర్ధ్వ గణపతి. ఈ పదహారు రూపాలు గల శ్రీ స్వామిని నిత్యం భక్తిశ్రద్ధలతో కొలిస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అంటారు.

**1. శ్రీ బాలగణపతి శ్లోకం**

**కరస్థ కదళీ చూత పనసేక్షు కపిత్థకం**
**బాలసూర్య ప్రభం వందే దేవం బాలగణాధిపం**

# భారతీయ వైభవం 'సంస్కృతం'

## సంస్కృత భాషా దినోత్సవంగా 'శ్రావణపూర్ణిమ'... సప్తాహంగా దేశవ్యాప్త ఉత్సవాలు



డా. అయాచితం నటేశ్వరశర్మ

దేవతలు మాట్లాడే అమరభాషగా ప్రసిద్ధమైన 'సంస్కృతం' భారతీయుల మాతృభాష. దేవతలు నిత్య వ్యవహారంలో ఈ భాషలోనే మాట్లాడుతారని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి. 'సంస్కృతం' నామ దైవీవాగన్వాఖ్యాతా మహర్షిభిః అని ప్రాచీనోక్తి. అంటే సంస్కృతాన్ని దైవీవాక్కుగా మహర్షులు ప్రశంసించారని అర్థం. 'సంస్కృతం సంస్కృతేర్మూలమ్' అని తన పేరులోనే అమూల్య సంస్కారాన్నీ, సంస్కృతినీ దాచుకొన్న భాష సంస్కృతం. ఈ విషయాన్ని భర్తృహరి తన సుభాషిత త్రిశతిలోని 'వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతాధార్యతే' అనే వాక్యంలో సూచించాడు.

భగవంతుని నిశ్వాసాలుగా ప్రసిద్ధాలైన నాలుగు వేదాలు సంస్కృత భాషలోనే ఉన్నాయి. ఈ కారణంగా భగవంతుని ముఖపంజరం నుండి వెలువడిన భాషగా సంస్కృతానికి విశిష్టత ఏర్పడింది. ప్రపంచంలో నేటివరకు గల అపూర్వమైన, అపురూపమైన జ్ఞానరాశి వేదాలే. వేదాల నుండి భారతీయులకు సంక్రమించిన సనాతన వారసత్వ భాషయే సంస్కృతం. వేదాలను విభజించిన వ్యాసుడు భారతీయుల తొలి గురువు. ఏకరూపంలో ఉన్న వేదరాశిని విషయపరంగానూ, ప్రక్రియా పరంగానూ నాలుగుగా విభజించి ఋగ్యజుస్సామాథర్వణ వేదాలుగా లోకానికి అందించిన వ్యాసుడు వేదాలలోని సారాంశాన్ని బ్రహ్మసూత్రాలుగా రచించాడు.

బ్రహ్మసూత్రాలన్నీ సంస్కృత భాష లోనే ఉన్నాయి. వేదాంగాలుగా వ్యాప్తా లైన శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం అనేవి సంస్కృతంలోనే ఉన్నాయి. వేదధర్మా లను ఆచార సంహితలుగా వ్యాప్తి చేసిన స్మృతులూ, గృహ్యసూత్రాలూ, ధర్మ శాస్త్రాలూ సంస్కృతంలోనే ఉన్నాయి. సృష్టి స్థితి ప్రళయాలనే గాక లోకంలోని సమున్నత వంశాల చరిత్ర లనూ, మహనీయులనూ పరిచయం చేసిన అష్టాదశ పురాణాలూ సంస్కృత భాష లోనే ఉన్నాయి. మహోన్నత జ్ఞానపర్వ తాల వంటివైన రామాయణ, భారత, భాగవతాలు సంస్కృతభాషలోనే ఉన్నాయి.



మానవుని జీవనానికి ఆదర్శవంత మైన దర్శనాలన్నీ సంస్కృత భాషలోనే ఉన్నాయి. భౌతిక శాస్త్రాలన్నీ సంస్కృతం లోనే విజ్ఞానాన్ని పంచుతున్నాయి. మనోహరాలైన దృశ్య శ్రవ్య కావ్యరాశులూ సంస్కృత భాషలోనే విస్తరించాయి. రాజనీతి శాస్త్రాలూ, దండనీతి శాస్త్రాలూ, న్యాయశాస్త్రాలూ, గణిత శాస్త్రాలూ, అంతరిక్ష శాస్త్రాలూ, ఓషధీ శాస్త్రాలూ, ఆయుర్వేద శాస్త్రాలూ ఇలా అనంతంగా పరచుకొని ఉన్న విజ్ఞానమంతా సంస్కృతభాషలోనే వెలుగొందుతూ ఉన్నది. సంస్కృతభాషలో ఉన్నంత పదసంపద ఇంకే భాషలోనూ కానరాదు. ఇంతటి విశిష్టతకు ఆలవాలమై ఏ దేశంలోనూ విజ్ఞానం కళ్ళు తెరవని కాలంలోనే అంతరిక్షాల వరకు విజ్ఞానాన్ని వ్యాప్తి చేసిన మహర్షులు పుట్టిన దేశం భారతదేశం. ఆ మహర్షులు తమ అభిప్రాయ ప్రకటనకు ఉపయోగించిన భాష సంస్కృతం.

సంస్కృతంలో ఎంతటి జటిల విషయాలనైనా సులభంగా వ్యక్తం చేయవచ్చు. పుష్కలమైన భాషాసంపద, క్రియా పదాల లభ్యత సంస్కృత భాషకు ప్రత్యేకం. భావవ్యక్తీకరణలో స్పష్టంగా, నిర్దుష్టంగా చెప్పగలిగిన విజ్ఞానం సంస్కృత భాషలోనే ఉంది. ప్రపంచంలోని అనేక సనాతన భాషలకు మూలాలు సంస్కృతంలో కనబడుతున్నందువల్ల ప్రపంచం అంతా సంస్కృతాన్ని శిరోధరిస్తోంది. నేటికీ జర్మనీ వంటి దేశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల నుండి విశ్వవిద్యాలయ స్థాయి కళాశాలల వరకు సంస్కృతాన్ని అధ్యయన భాషగా అమలుచేస్తూ ఉండడం ఆ భాష గొప్పతనాన్ని విశదం చేస్తోంది.

భారతీయ సంప్రదాయంలో శ్రావణ పూర్ణిమ గొప్ప పర్వదినం. శ్రవణం అంటే వినడం. గురుముఖంగా విని నేర్చుకొనే వేదాలకు శ్రుతులని పేరు. ఇలాంటి శ్రుతి విద్యా సంప్రదాయాన్ని పరిరక్షించే పవిత్రదినంగా శ్రావణ పూర్ణిమ ప్రసిద్ధం.

# 'మహామహోపాధ్యాయ' విష్ణుభట్ల శ్రీరామమూర్తి

## తిరుపతి వేద విశ్వవిద్యాలయంలో ఘనంగా సత్కారం

**విద్వన్మూర్తి, ధర్మశాస్త్ర ప్రవీణ బ్రహ్మశ్రీ విష్ణుభట్ల శ్రీరామమూర్తి శాస్త్రిగారిని మహామహెూపాధ్యాయ పురస్కారంతో తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఘనంగా సత్కరించింది. ధర్మశాస్త్ర నిధి, స్వాధ్యాయ చతురానన, వేదభాష్య రక్షామణి, తదితర బిరుదులతో విఖ్యాతులైన ఈ మహానుభావుడిని 'మహామహెూపాధ్యాయ' ప్రదానం చేయడం సనాతన ధర్మానికే సత్కారం. ఈ సందర్భంగా ఈ వైదిక శిరోమణి బహుముఖీన ప్రజ్ఞను నెమరువేసుకునే ప్రయత్నమే ఈ వ్యాసం.**

మహామహెూపాధ్యాయ, బ్రహ్మశ్రీ విష్ణుభట్ల శ్రీరామమూర్తి శాస్త్రి గారు 1928 సంవత్సరం ఆశ్వయుజ మాసంలో సకల విద్యాప్రదాయినీ అయిన సరస్వతీదేవి నక్షత్రమైన మూలా నక్షత్రంలో జన్మించారు. బ్రహ్మశ్రీ లక్ష్మీనారాయణ అవధాన్లు, అలువెలు మంగమ్మ పుణ్యదంపతులు వీరి తల్లిదండ్రులు.

తమ ఏడవ ఏట నుండే మహావిద్వాంసులు, సాహిత్య శిరోమణి బ్రహ్మశ్రీ దండిభట్ల రాంమూర్తి శాస్త్రిగారి వద్ద కావ్య, నాటక అలంకారాది శాస్త్రములను, కౌముదీ మొదలగు సాహిత్య శాస్త్రాన్నంతా అధ్యయనం చేశారు. ఉపనయనానంతరం పెద్దన్న గారైన శ్రీ వేంకటేశ్వర అవధాని గారి వద్ద శ్రీకృష్ణ యజుర్వేదము మూలాంతము వరకు అధ్యయనం చేశారు. తరువాత మచిలీపట్నంలోని శ్రీ సాంగ వేదవిద్యా పాఠశాలలో ఒకే సమయమున సంహిత, పదం, క్రమ, పాఠములను అధ్యాపనం చేయగలిగిన మహానుభావులు, వేద మూర్తులైన బ్రహ్మశ్రీ అనంత నారాయణ ఘనపాఠి గారి వద్ద పద క్రమములను శ్రీరామమూర్తి శాస్త్రి అధ్యయనం చేశారు.



శ్రీకృష్ణ మండల వేదవిద్వత్ప్రవర్ధక సభలో, అనేక సంస్థలలో వేదవిద్య పరీక్షను ప్రథమశ్రేణిలో పరీక్ష ఇచ్చి ఉన్నారు. మచిలీపట్నంలోనే బ్రహ్మశ్రీ కె. విష్ణుచిత్తాచార్యుల దగ్గర వ్యాకరణ శాస్త్రాధ్యయనం చేశారు.

అనంతరం 'సాంగస్వాధ్యాయ భాస్కర', అద్వైత వేదాంత విద్యాప్రవీణ, శ్రౌతశిరోమణి బ్రహ్మశ్రీ కుప్పా లక్ష్మావధానులు గారి వద్ద శ్రౌతమును, సాంగముతో కూడిన విద్యారణ్య వేదభాష్యమును అనేక సంవత్సరములు 'గురు శుశ్రూషయా విద్యా' అన్నట్టుగా అధ్యయనం చేశారు. తరువాత శ్రీకృష్ణా మండల వేద విద్వత్ప్రవర్ధక సభలో, ఇతర సంస్థలలో విద్యారణ్య వేదభాష్యమును శాస్త్రి గారు ప్రథమశ్రేణిలో పరీక్ష ఇచ్చి ఉన్నారు. తరువాత 'అద్వైతభాస్కర' జగత్ప్రసిద్ధ పండితులు బ్రహ్మశ్రీ మండలీక వేంకట శాస్త్రిగారి వద్ద అధ్యయనం చేశారు. వీరు సాక్షాత్తూ జగద్గురువులైన శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ మహాస్వామి వారికి వేదాంత శాస్త్రమును అధ్యాపము చేసిన మహానుభావులు. అటువంటి మహా విద్వాంసుల వద్ద శ్రీరామమూర్తి శాస్త్రి గారు పంచపాదిక, వివరణం, భామతి, సిద్ధాన్తబిందు, అద్వైత సిద్ధి, పూర్వోత్తర మీమాంస శాస్త్రములు (వేదాంతం) అధ్యయనం చేసి అనేక సంస్థలలో పరీక్ష ఇచ్చారు.

ఇలా అనేకమంది మహావిద్వాం సుల సన్నిధిలో అధ్యయనం చేసిన పిమ్మట 'ప్రపేదిరే ప్రాక్తన జన్మ విద్యాః' అని కుమార సంభవ మహాకావ్యంలో మహాకవి కాళిదాసు చెప్పినట్టు శాస్త్రి గారు ధర్మశాస్త్రమును వారంతట వారే అధ్యయనం చేసి యావత్ప్రపంచం లోనే ధర్మశాస్త్ర పండితులుగా పేరు గాంచారు. ఆనాటి నుండి నేటివరకూ దేశంలో జరిగే అవైదికాలను, దురా చారాలను సప్రమాణంగా ధర్మశాస్త్రాను సారంగా ఖండించి 'నడిచే

# రామదాసు ఏనాడూ..'రామనారాయణ' అనలేదు

## 'భద్రాద్రి' వివాదంపై కంచర్ల గోపన్న వంశీయుడు పాండురంగశర్మ స్పష్టీకరణ



రామదాసుగా ప్రసిద్ధి కెక్కిన కంచర్ల గోపన్న ఏనాడూ తన ఇష్టదైవమైన రామచంద్రుని రామనారాయణుడిగా పేర్కొన లేదని అదే వంశం చెందిన తొమ్మిదవతరానికి చెందిన పాండు రంగశర్మ స్పష్టం చేశారు. ఆలయంలో ఆళ్వారుల ప్రతిష్ఠ కూడా గోపన్న చేయలేదని తర్వాతి కాలంలో అర్చకులే ప్రతిష్ఠించారని పేర్కొన్నారు. భద్రాచల శ్రీ రామచంద్రస్వామివారి నామం, గోత్ర, ప్రవరల మార్పు విషయంలో కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో అనేకమంది ఆధ్యాత్మికవేత్తలు తమ నిశ్చితాభి ప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ ఈ ఆలయాన్ని నిర్మించిన కంచర్ల గోపన్న (రామదాసు) వారసులైన శ్రీ కంచర్ల పాండురంగ శర్మ అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కంచర్ల గోపన్నగారి తొమ్మిదవ తరం వంశపారంపర్య వారసులు, జ్ఞానవృద్ధులు, మధుర కవి, శతాధిక గ్రంథకర్త, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వంటి సాహితీ దిగ్గజాల నుంచి సమ్మానితులైన శ్రీ కంచర్ల పాండురంగ శర్మ గారిని 'దర్శనమ్' ప్రతినిధి కలిసినప్పుడు భద్రాద్రి క్షేత్రం, వారి వంశానికి సంబంధించిన అనేక విషయాలను తెలియజేశారు. పాండురంగ శర్మగారు వెల్లడించిన అభిప్రాయాలు.

### కంచర్ల వంశం పూర్వాపరాలు

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలో పెదకంచర్ల అనే ప్రాంతం ఉంది. పూర్వం అది కృష్ణగంధర్వ రాజు పాలనలో ఉండేది. కాబట్టి దానిని కృష్ణగంధర్వపురం అనేవారు. కృష్ణ గంధర్వుని వద్ద మంత్రులుగా కంచర్ల చెన్నకృష్ణయ్య ఉండే వారు. ఆయన తార్క్ష్యరథీ శతకం రాశారు. కృష్ణగంధర్వపురం క్రింద తొమ్మిది పాలెములు ఉండేవి. వీటికి చెన్నకృష్ణయ్య పాలెగాడు. కృష్ణగంధర్వపురం తూర్పున ఏనుగు పాలెం ఉండేది. అందులో కంచర్ల వారి పెద్ద కుటుంబం నివశించేది. ఏనుగుపాలెం మంత్రిగా పనిచేసిన కంచర్ల లింగన్న, కంచర్ల గోపన్న తండ్రి. మాది యాజ్ఞవల్క్య మహర్షి శాఖ. ఆత్రేయస గోత్రం. ప్రథమ శాఖ స్మార్తులం. ఈ విషయం గోపన్నగారే తన శతకంలో చివరలో ఇలా చెప్పుకున్నారు.



అల్లన లింగమంత్రి సుతు
డత్రిజగోత్రజు డాదిశాఖ కం
చర్ల కులోద్భవుండన ప్రసిద్ధుడనై
భవదంకితంబుగా
నెల్లకవుల్ నుతింప రచయించితి గోప
కవీంద్రుడన్ జగ
ద్వల్లభ! నీకు దాసుడను దాశరథీ కరుణాపయోనిధీ!

గోపన్నగారు రఘునాథ భట్టాచార్యుల వద్ద మంత్రం తీసుకున్నారు. ఆ మంత్రం తీసుకున్నప్పటి నుండి ఊర్ధ్వపుండ్రం ధరించారు. 'దేవో భూత్వా దేవం యజేత' అన్నారు. ఏ దేవతని ఆరాధించేవాళ్ళు ఆ దేవతా చిహ్నం ధరించాలి. అంతమాత్రాన శాఖ, గోత్రాదులు మారవు. మా సంబంధాలన్నీ కూడా ప్రథమ శాఖలోనే జరిగాయి. రామదాసు గారి మనుమనికి మళ్ళీ లింగన్న అన్న పేరే పెట్టారు. మా వంశానికి శివకేశవ భేదం లేకుండా అద్వైత భావనే ఉండేది.

### సగుణోపాసకుడు రామదాసు

రామదాసు గురువు కబీరుదాసని, ఆయన మహమ్మదీయుడు అనే మాట నిజం కాదు. మహమ్మదీయులు హిందూ దేవాలయాలని కూలగొడుతుంటే దానిని ఆపడం కోసమే కబీరు దాసు శిష్యుడు రామదాసని సృష్టించి, శిష్యుడు కుమారుడితో సమానం కాబట్టి కుమారుడు కట్టించిన ఆలయాన్ని పడగొట్టడం న్యాయం కాదని చెప్పి, దానిని ఆపారు. అలాగే తిరుమల దేవాలయం విషయంలో కూడా బీబీ నాంచారిని వేంకటేశ్వరుని భార్యగా సృష్టించి అల్లుని ఇల్లు కూలగొట్టడం న్యాయం కాదని రక్షించారు. తూము నరసింహదాసుగారు చెప్పినట్టు కబీరు మహమ్మదీయుడు కాదు, అతడు కాశీలో సాలెవాడు. ఆయన నిర్గుణో పాసకుడు. విగ్రహారాధనను అంగీకరించడు. ఆత్మారాముని నమ్మిన సాధువు. అటువంటివాడు గోపన్నకు గురువు కాడు. గోపన్న సగుణోపాసకుడు. దశరథరాముని భక్తుడు. ఉభయుల జీవితకాలంలో చాలా తేడా ఉంది. అటువంటప్పుడు ఆయన గోపన్నకెలా గురువు అవుతాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darshanam+August+2017**

* * *